క్లుప్తంగా

కొనసాగిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

పులివెందుల రూరల్ : పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి మూడోరోజు పులివెందుల పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఓటింగ్ నిర్వహించారు. 5, 6 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను అహోబిలాపురం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. అక్కడ ఓటు వేయని బీఎల్‌ఓలు, పోలీసులు, డ్రైవర్లు, పీఓలు, ఏపీఓల కోసం మంగళవారం ఆర్డీఓ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించారు. సుమారు 179మంది పాల్గొని తమ ఓటును వినియోగించుకున్నారు. ఎన్నికల అధికారులు ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేశారు.

ఈవీఎంలపై అవగాహన



ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న వైఎస్సార్సీపీ నాయకులు

సింహాద్రిపురం : మండల కేంద్రంతో పాటు మండలంలోని బి.చెర్లోపల్లి గ్రామంలో ప్రజలకు ఈవీఎంలపై అవగాహన కల్పించారు. మార్కెట్‌యార్డు చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, ఎంపీటీసీ మనోహర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు రామకృపాకర్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి వైఎస్సార్సీపీ పార్టీకి ఓటు ఎలా వేయాలో మోడల్ ఈవీఎంల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

వేంపల్లె : ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని పులివెందుల నియోజకవర్గ కో–ఆర్డినేటర్ నాగేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు.

రానున్న అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ఓటరుగా ఉన్నందుకు గర్వపడాలన్నారు. ఓటు వేయడం మీ హక్కు అని.. ఓటు వేయకపోయినా, నిర్లక్ష్యం చేసిన రాబోయే ఐదు సంవత్సరాల వరకు ఎన్నికైన వారిని నిలదీసే హక్కును కోల్పోతారన్నారు. కావున విజ్ఞతను ప్రదర్శించి మంచి అభ్యర్థులను మాత్రమే ఎంచుకోవాలని సూచించారు. విలువైన ఓటును నోటుకు అమ్ముకోవద్దన్నారు. స్వేచ్ఛగా ఓటు వేయాలని సూచించారు. అదేవిధంగా బూత్ స్లిప్పుల కోసం ఇప్పుడు ఏ పార్టీ వాళ్ల దగ్గరికి వెళ్లనవసరం లేదని తెలిపారు. మీ ఇంటి దగ్గరికి ప్రభుత్వ సిబ్బంది వచ్చి అందిస్తారని తెలిపారు.

అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళి

పులివెందుల టౌన్ : పట్టణంలోని ఆహారవిజ్ఞానశాస్త్ర సాంకేతిక కళాశాలలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతిని అసోషియేట్ డీన్ డా.ఎమ్ఎస్ బేగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్ర గురించి వివరించారు. అల్లూరి పోరాటపటిమ మన అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ ఆక్టివిటీ అధికారి డాక్టర్ రాజేష్, అధ్యాపకులు అరుణ, కీర్తిరెడ్డి, జయమ్మ, నివేదిత, సాయిశ్రీనివాస్, రాజశేఖర్, సుబ్బారెడ్డి, ఎస్‌వి సుబ్బారెడ్డి, కళాశాల సిబ్బంది కవిత సుధారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు రెడ్‌క్రాస్ ఆవిర్భావ దినోత్సవం

కడప కల్చరల్ : ఇండియన్ రెడ్‌క్రాస్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం కడప నగరంలో ఘనంగా నిర్వహించనున్నట్లు సంస్థ ప్రతినిధి తెలిపారు. సంస్థ వ్యవస్థాపకులు డొనేంట్ హెన్రీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. తొలుత మట్టిపెద్దపులి విగ్రహం వద్దగల సంస్థ కార్యాలయంలో ఉదయం 8.30 గంటలకు డొనేంట్ హెన్రీ చిత్రపటానికి పూలమాల అలంకరించి నివాళులర్పిస్తామన్నారు. 10.30 గంటలకు స్థానిక సంధ్య సర్కిల్‌లో బాటసారులు, ప్రజలకు చల్లని మజ్జిగ, మినరల్ వాటర్‌లను పంపిణీ చేస్తామన్నారు. కార్యాలయం ద్వారా సేకరించే రక్తాన్ని తలసేమియా బాధితులకు రిమ్స్ ఆస్పత్రి ద్వారా అందజేస్తామని తెలిపారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేద్దాం..

రాష్ట్రాన్ని కాపాడుకుందాం..



కల్లూరుపల్లె గ్రామంలో మహిళలతో మాట్లాడుతున్న వైఎస్ రాహుల్‌రెడ్డి



పులివెందుల: ఎన్నికల ప్రచారంలో బ్యాలెట్ నమూనాలతో మహిళా కౌన్సిలర్లు



పులివెందుల: బ్యాలెట్ నమూనాలతో ఓటు అభ్యర్థిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు

పులివెందుల టౌన్ : ఫ్యాన్ గుర్తుకు ఓటేద్దాం.. రాష్ట్రాన్ని కాపాడుకుందామని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన తనయుడు వైఎస్ కిరణ్‌కుమార్‌రెడ్డితో కలిసి పట్టణంలోని మెయిన్‌బజార్ సత్రంబడి పాఠశాల నుంచి పాతబస్టాండు, వెంకటేశ్వరస్వామి ఆలయం, పూల అంగళ్ల సర్కిల్ మీదుగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అసెంబ్లీకి పోటీ చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, పార్లమెంట్‌కు పోటీచేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డికి మీ అమూల్యమైన రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. చంద్రబాబు మోసపూరిత హామీలను నమ్మి మోసపోవద్దన్నారు. తమకు మేలు చేసే వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరోమారు ఆదరించాలన్నారు. బ్యాలెట్ నమూనా పత్రాలను ప్రజలకు అందజేసి ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలో అవగాహన కల్పించారు. మొదటి వరుసలో ఎమ్మెల్యే, ఎంపీ, 1వ నెంబర్ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వారిని గెలిపించుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు విజయ్‌కుమార్ నాయుడు, ఖాదర్‌బాషా, రంగనాయకులు, షాహీదా, కాంతమ్మ, లక్ష్మీప్రసన్న, శివలక్ష్మి, పుష్ప, రజియా, గుల్జార్, సలీమా, రాజేశ్వరి, వైఎస్సార్సీపీ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి హిమాంబి, అంకాలమ్మ ఆలయ చైర్మెన్ నాగేంద్ర ప్రసాద్, బలిజ సంఘం అధ్యక్షులు గూడూరు గురుప్రసాద్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త రవికుమార్, వైఎస్సార్సీపీ ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డేనియల్, యువజన జిల్లా కార్యదర్శి సాతుపాటి రాజేష్, వైఎస్సార్సీపీ నాయకులు కొమెర హరినాథ్, పద్మనాభరెడ్డి, మధు, నిమ్మకాయల రవి, ప్రశాంత్, సిద్దయ్య, కొంగనపల్లి మురళి, సంపత్, బాబయ్య, శేఖర్‌నాయుడు, తోటంశెట్టి హరి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ గెలిపించుకుందాం

చక్రాయపేట : మనందరికీ మంచి చేసిన జగనన్నను, అవినాష్ రెడ్డి అన్నను గెలిపించుకుందామని వైఎస్ కొండారెడ్డి తనయుడు వైఎస్ రాహుల్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం మండలంలోని కల్లూరుపల్లె గ్రామంలోని సిద్దావాండ్లపల్లె, తాండా,కాట్లగంటివారిపల్లె, ఉక్కుశిలవాండ్లపల్లెల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన ఫ్యాన్ గుర్తుకు ఓట్లేయాలని కోరారు. కార్యక్రమంలో పాల ఏకిరి సంఘం రాష్ట్ర డైరెక్టర్ భాపతి నాయుడు, మండల యూత్ కన్వీనర్ రామాంజనేయరెడ్డి,సర్పంచ్ పురుషోత్తం నాయక్.వెంకటమల్లప్ప నాయుడు, యూత్ పుల్లారెడ్డి, చలపతి నాయుడు, శంకర్ నాయక్, జనార్దన్‌రెడ్డి, తోపాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించండి

వేంపల్లె : పులివెందుల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను అఖండ మెజార్టీతో గెలిపించాలని శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్‌కుమార్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. మంగళవారం వేంపల్లె పట్టణంలోని కాపువీధి, రాజారెడ్డివీధి తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మళ్లీ అవి కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో తమ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్‌గుర్తుకే వేయాలని ఓటర్లను కోరారు. గడిచిన ఐదేళ్లలో ప్రభుత్వ పరంగా అమలు చేసిన సంక్షేమ పథకాలను, చేసిన అభివృద్ధిని గుర్తుచేస్తూ జగనన్నకు మరోసారి అవకాశం ఇవ్వాలన్నారు. చంద్రబాబు కూటమికి ఓటు వేస్తే పథకాలు ముగిసిపోతాయన్నారు. కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు తీసుకున్న చర్యలను గుర్తు చేసుకోవాలన్నారు. చంద్రబాబు అండ్ కో నాయకులు మీ ఇళ్ల వద్దకు వచ్చి మోసపూరిత మాటలు చెప్పి ఓటు వేయమని అడుగుతారని, వారికి ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని తెలిపారు. చంద్రబాబు గతంలో ఇచ్చిన హామీలు ఎంతవరకు నెరవేర్చారని మీరే చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామచంద్రారెడ్డి, సుబ్బారెడ్డి, అజయ్‌రెడ్డి, రాజా, పవన్, తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ కరపత్రాలను అందజేసి ఓట్లు అభ్యర్థిస్తున్న సతీష్‌కుమార్‌రెడ్డి



పులివెందుల: ఓటు అభ్యర్థిస్తున్న వైఎస్ కిరణ్‌కుమార్‌రెడ్డి, తదితరులు

బలిజ సంఘం నూతన కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులు

సింహాద్రిపురం : మండలానికి చెందిన బలిజ సంఘీయులు మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం, పులివెందుల ప్రెసిడెంట్ గూడూరు ప్రసాద్, కమిటీ ఆధ్వర్యంలో సింహాద్రిపురం శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం కమిటీ ఏర్పాటు చేశారు. బలిజ సంఘం అధ్యక్షుడిగా తుపాకుల రాఘవేంద్ర, వైస్ ప్రెసిడెంట్లుగా ఇండ్ల రామకృష్ణ, చెర్లోపల్లి సంగా నాగశంకర్, జనరల్ సెక్రటరీలుగా అనిమల్ సుబ్బు, సురేష్‌కుమార్, జాయింట్ సెక్రటరీలు ఎర్రమశెట్టి గోపాల్, ఆదినేని రాంబాబు, కోశాధికారులుగా ఎనుముల సూర్యనారాయణ, అనిమల రవికుమార్, కమిటీ మీడియేటర్‌గా పొన్నతోట కిషోర్‌లను ఎన్నుకున్నారు. పులివెందుల బలిజ సంఘం జనరల్ సెక్రటరీగా రాచనేని ఆంజనేయులు, వెంకట్ నారాయణ, పుల్లయ్య, నారాయణస్వామి, ప్రసాద్, దాసరి, రజనీకాంత్, నాగరాజు, రంగనాథ్‌లు కమిటీ సభ్యులుగా ఉన్నారు.

అంకితభావంతో పనిచేయాలి



మాట్లాడుతున్న జిల్లా ఉప ఆరోగ్య విస్తరణ అధికారిణి రమణమ్మ

సింహాద్రిపురం : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోవరం గుట్టపల్లెలో డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో ఆశా డే సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప ఆరోగ్య విస్తరణ అధికారిణి రమణమ్మ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆశాకార్యకర్త అంకితభావంతో పనిచేయాలని, గ్రామాల్లో ఉన్న గర్భిణులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొచ్చి వైద్యులతో పరీక్షలు చేయించాలన్నారు. గ్రామాల్లో గర్భిణుల వివరాలు నమోదు చేసుకుని, వారు ఏ స్కానింగ్ సెంటర్‌కు వెళ్తున్నారు..అబార్షన్ ఏమైనా చేయించుకుంటున్నారా, ఎక్కడ చేయించుకుంటున్నారనే వివరాలు డాక్యుమెంటేషన్ చేయాలని సూచించారు.లింగనిర్ధారణకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో ఆడపిల్లల సంఖ్య తగ్గుతున్నందువల్ల జిల్లాలోని ప్రోగ్రాం ఆఫీసర్లు, పోలీసు, ఐసీడీఎస్ శాఖల వారు స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేస్తున్నారన్నారని తెలిపారు. హెల్త్ ఎడ్యుకేటర్ ఓబులేశు మాట్లాడుతూ ఎన్నికల రోజు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించాలని, అందులో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులు పంపిణీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ర్యాలీ, సభను విజయవంతం చేద్దాం

పులివెందుల టౌన్ : పులివెందుల పట్టణంలో బుధవారం సాయంత్రం కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి నిర్వహించే ఎన్నికల ర్యాలీ, బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆర్యవైశ్య సంఘ జిల్లా అధ్యక్షుడు కొత్త రవికుమార్ ఒక ప్రకటనలో కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బుధవారం సాయంత్రం 4గంటల నుంచి స్థానిక పాతబస్టాండ్ వైఎస్సార్ సర్కిల్ నుంచి ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. అనంతరం స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో బహిరంగ సభ ఉంటుందన్నారు. ఆర్యవైశ్య సంఘం, అనుబంధ సంస్థలైన వాసవిక్లబ్, వనిత క్లబ్, అర్యవైశ్య మహిళా మండలి, వైకుంఠ సేవాసమితి, ఆవోపా సంఘ నాయకులు, సభ్యులు, ఆర్యవైశ్య వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరై ర్యాలీ, బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

నేడు లింగాలకు ఎంపీ రాక

లింగాల : ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి బుధవారం లింగాలకు రానున్నారు. ఈ విషయాన్ని మండల ఇన్‌చార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డి మంగళవారం తెలిపారు.బుధవారం ఉదయం గంటల ప్రాంతంలో ఆయన లింగాలకు చేరుకుంటారన్నారు.అనంతరం మండల కేంద్రంలో జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారని వివరించారు. లింగాల మండలంలో ప్రభుత్వం చేపట్టిన తాగు, సాగునీటి అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరిస్తారన్నారు. మండలంలోని అన్ని గ్రామాల వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి ఎంపీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన తెలిపారు.

సింహాద్రిపురంలో రోడ్‌షో, బహిరంగసభ

సింహాద్రిపురం : ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి బుధవారం మధ్యాహ్నం 3గంటలకు సింహాద్రిపురంలో రోడ్‌షో నిర్వహించనున్నట్లు వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ రోడ్‌షో ఎస్సీ కాలనీ నుంచి ప్రారంభమై వెలిదండ్ల రోడ్డు మీదుగా బస్టాండు సెంటర్ వరకు జరగుతుందన్నారు. అనంతరం బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు గండ్లూరి వీరశివారెడ్డి పాల్గొననున్నారు. మండల వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

టీడీపీ నుంచి వైఎస్సార్సీపీలో చేరిక



వేంపల్లె: పార్టీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానిస్తున్న సతీష్‌కుమార్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి



పార్టీలో చేరిన వారితో వైఎస్ అభిషేక్‌రెడ్డి

వేంపల్లె : స్థానిక ప్రియాతోట వీధిలో టీడీపీ నుంచి 20 కుటుంబాలువైఎస్సార్సీపీలోకి చేరాయి మంగళవారం శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్ కుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్‌రెడ్డిల సమక్షంలో పులివెందుల షేక్ బాబాఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో వీరు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. చింతకాయల రియాజ్ బాషా, షుకూర్‌బాషా, బాబాఫక్రుద్దీన్, షేక్ సత్తార్, ఫరీద్, జాకీర్, అక్బర్, రఫీ, అబ్దుల్‌లకు సతీష్‌కుమార్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ వేంపల్లె మండలంలో దాదాపు రూ.650కోట్ల అభివృద్ధి జరిగిందని, అలాగే రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్నారన్నారు. వీటికి ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మిగాయత్రి, సర్పంచ్ శ్రీనివాసులు, వైఎస్సార్సీపీ నాయకులు తుషార్ నాగిరెడ్డి, షేక్ బాబీ, రుద్రభాస్కర్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, భరత్‌కుమార్‌రెడ్డి, మణిగోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

లింగాల మండలంలో 14 కుటుంబాలు

లింగాల : లింగాల మండలం దొండ్లవాగు గ్రామంలో మండల ఇన్‌చార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డి ఆధ్వర్యంలో 14 కుటుంబాలు వైఎస్సార్సీపీలో చేరాయి. రాష్ట్ర వైఎస్సార్సీపీ కార్యదర్శి దేవిరెడ్డి శంకర్‌రెడ్డి దొండ్లవాగు గ్రామ నాయకులు విద్యానందరెడ్డిల ప్రోత్సాహంతో బుధవారం వీరు వైఎస్సార్సీపీలో చేరారు. గ్రామానికి చెందిన నారాయణరెడ్డి, సురేంద్రనాథరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, గోపాల్‌రెడ్డి, హరివిలాస్‌రెడ్డి, లోకేశ్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, వెంకట యేసుదేవరెడ్డి, శివశంకర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, సుబ్బారెడ్డి, బాలవెంకటరెడ్డి, రామాంజనేయరెడ్డిలు వారి కుటుంబ సభ్యులకు వైఎస్ అభిషేక్‌రెడ్డి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్సీపీ నాయకులు మల్లికార్జునరెడ్డి, దొండ్లవాగు సర్పంచ్ మోహన్‌రెడ్డి, ఉపసర్పంచ్ జగదీశ్వర్‌రెడ్డి, ధర్మేంద్రారెడ్డి, సుబ్బారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, హరినాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సేవలు వినియోగించుకోవాలి

కడప కోటిరెడ్డిసర్కిల్ : ప్రభుత్వ పథకాల సద్వినియోగ విషయంలో ఏవైనా సందేహాలు, సలహాలు అవసరమైతే జిల్లా న్యాయ సేవధికార సంస్థను ఆశ్రయించవచ్చని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి బాబా ఫక్రుద్దీన్ పిలుపునిచ్చారు. కడపలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని ప్రకాష్ నగర్‌లోగల కమ్యూనిటీ సెంటర్‌లో కమ్యూనిటీ వర్కర్స్ కు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. పలు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ వర్కర్స్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ భాస్కర్ , ఎన్జీవో యేసు రత్నం పాల్గొన్నారు.

ఘనంగా అల్లూరి వర్ధంతి

కడప ఎడ్యుకేషన్ : విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. పీడీ ఎస్‌యూ జిల్లా కార్యదర్శి శ్రీనాథ్ ఆధ్వర్యంలో కడపలోని పీడీఎస్‌యూ రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో అల్లూరు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నగర నాయకులు మనోజ్, సాయిసందీప్, రాహుల్, అల్లా, బాష, శ్రీహరి పాల్గొన్నారు.

■ రాయలసీమ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కన్నెలూరు శంకర్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్ఎస్‌వైఎఫ్ కార్యాలయంలో అల్లూరి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాగేంద్రబాబు, నగర నాయకులు శ్రీనాథ్, సురేష్ పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలు

కడప సెవెన్‌రోడ్స్ : విద్యతోనే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని రిటైర్డు ఫారెస్ట్ కన్సర్వేటర్ బాదుషా పేర్కొన్నారు. మంగళవారం కడప నగరం ఎర్రముక్కపల్లిలోని దూదేకుల భవన్‌లో పది, ఇంటర్ ఫలితాల్లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక, సన్మాన కార్యక్రమానికి బాదుషా ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ టెన్త్, ఇంటర్ విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్ వంటి లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలన్నారు. అనంతరం 28 మంది ఉత్తమ ప్రతిభావంతులకు రూ.1000 చొప్పున ప్రోత్సాహకాన్ని అందజేశారు. తర్వాత ఆయిల్‌మిల్ ఓబులేశు, ఉపాధ్యాయులు అజ్మతుల్లా మాట్లాడుతూ విద్యార్థులు చదువే లోకంగా ముందుకు సాగాలన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ప్రోత్సాహకాల్ని పెంచుతామన్నారు. అనంతరం రిటైర్డ్ ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ఏటా ఇటువంటి ప్రోత్సాహకాల్ని అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు, తల్లిదండ్రులు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

జగన్ వెంటే మేమంతా..



పులివెందుల: ఎంపీడీఓకు రాజీనామా పత్రాలను అందజేస్తున్న వలంటీర్లు



తుమ్మలపల్లెకు చెందిన వలంటీర్లు, వైఎస్సార్సీపీ నాయకులు

పులివెందుల రూరల్ : పులివెందుల మండల పరిధిలోని తుమ్మలపల్లె గ్రామానికి చెందిన వలంటీర్లు రాజీనామాలు చేశారు. జగన్ వెంటే మేమంతా ఉంటామని తెలిపారు. మంగళవారం మండల ఉపాధ్యక్షులు విశ్వనాథరెడ్డి, సర్పంచ్ మహేశ్వరరెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు గంగాధరరెడ్డిల ఆధ్వర్యంలో తుమ్మలపల్లె సచివాలయంలో రాజీనామాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి పార్టీలు ఎన్ని కుతంత్రాలు పన్నినా, ఎన్ని కుట్రలు చేసినా, ఎంత మంది వలంటీర్లను తొలగించినా జనం జగన్ వెంటే నడుస్తారన్నారు.

పులివెందుల మండలంలో..

పులివెందుల మండల పరిధిలోని అచ్చవెల్లి, ఎర్రిపల్లి, రాగిమానుపల్లె, తుమ్మలపల్లె గ్రామాల్లో సచివాలయాల్లో పనిచేస్తున్న వలంటీర్లు సుమారు 40 మంది మంగళవారం రాజీనామా చేశారు.టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు వలంటీర్లను విధుల నుంచి తొలగించాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వలంటీర్లు స్వచ్ఛందంగా తమ పదవులకు రాజీనామాలు చేసి రాజీనామా పత్రాలను మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ దివాకర్‌కు అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండేందుకే రాజీనామాలు చేశామని వలంటీర్లు తెలిపారు.

సింహాద్రిపురం మండలంలో..

సింహాద్రిపురం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించుకునేందుకు మేము సిద్ధమంటూ మండలంలోని వలంటీర్లు రాజీనామాలు చేస్తున్నారు. మంగళవారం గురిజాల, లోమడ, పైడిపాలెం, సుంకేసుల, కసనూరు గ్రామాల్లోని 45మంది తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ సల్మాన్ రాజుకు అందజేశారు.

ఎప్పటికీ వైఎస్సార్‌సీపీతోనే ఉంటాం



మాట్లాడుతున్న నేలవరంతాండా వాసులు

వేంపల్లె : ఎప్పటికీ వైఎస్సార్సీపీతోనే ఉంటామని నేలవరంతాండాకు చెందిన పలువురు నాయకులు తెలిపారు. మంగళవారం గ్రామానికి చెందిన శ్రీను నాయక్, విజయ్‌నాయక్, ఆంజనేయులు నాయక్, బికె నాయక్, చంద్రనాయక్, వెంకటయ్య నాయక్, సురేంద్రనాయక్, వెంకటస్వామి నాయక్, రాజునాయక్, జూలనాయక్, శంకర్ నాయక్‌తో పాటు మరికొన్ని కుటుంబాల వారు వేంపల్లెలో విలేకరులతో మాట్లాడారు. తాము సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అభిమానులమని, వేంపల్లె జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి నాయకత్వంలో ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో మా గ్రామం నుంచి వైఎస్సార్సీపీకి అత్యధిక మెజార్టీ తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేశారు. సోమవారం మా గ్రామంలో ప్రచారానికి వచ్చిన టీడీపీ నాయకులు ప్రలోభాలకు గురి చేసి, మాయమాటలతో తమ కుటుంబాలకు బలవంతంగా పార్టీ కండువా కప్పినట్లు వివరించారు.

ఆత్రేయకు ఘన నివాళి

కడప కల్చరల్ : తెలుగు సినీ గీతాల రారాజు, మనసు కవి ఆచార్య ఆత్రేయకు అభిమానులు ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం ఆయన 104వ జయంతిని వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం కడప పెన్షనర్స్ ఆఫీసులో నిర్వహించారు. మొదట ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, కవి డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి, ఎస్.రామమూర్తి, జె.రాధాకృష్ణ, ఎస్.నాగేష్, నారాయణ, శంకరయ్య, సత్యనారాయణలు ప్రసంగించారు.

వైఎస్ జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి



చెన్నూరు: రామనపల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి

చెన్నూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు, మంగళవారం మండలంలోని రాచిన్నాయపల్లె , రామనపల్లె గ్రామాలలో తన కోడలు నవ్య తేజ రెడ్డితోపాటు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం కావాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థిగా అవినాష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో టీటీడీ బోర్డు మెంబర్ మాసీమ బాబు, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, సర్పంచులు సొంతం నారాయణరెడ్డి, దేవగుడి భాస్కర్ రెడ్డి, మడక వెంకటసుబ్బయ్య,, కొండారెడ్డి, చంద్ర, నరసుబ్బారెడ్డి, రమేష్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని, దుగ్గనపల్లి, నర్సారెడ్డిపల్లె లో వైఎస్సార్ సీపీ నాయకులు తుమ్మల త్రిలోకనాథ రెడ్డి, మోహన్ రెడ్డి, గాజులపల్లి జయరామి రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, మల్లేశ్వర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి ,రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే పెట్టి పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డి గారి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు, అలాగే షుగర్ ఫ్యాక్టరీ రామాపురం ఎస్టీ కాలనీలో జనార్దన్ రెడ్డి, కరుణాకర్, సుబ్బారెడ్డి, దొరస్వామి, మధు, ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తు కు ఓటు వేసి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు, చెన్నూరు లక్ష్మీ నగర్ సరస్వతి నగర్ లో నిత్య పూజ, అన్నమయ్య, కృష్ణ, సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. చెన్నూరు మైనార్టీ కాలనీలో, అన్వర్ భాష, మునిర్ అహ్మద్, అబ్దుల్ రబ్, వారిస్, అశ్రత్, నూర్, సాదిక్ అలీ, ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు,